www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం  గురువారం  23.01.2025



# దశలవారిగా సమస్యలు పరిష్కారం

## బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి

కలంజ్యోతి, నిర్మల్ : నిర్మల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. లక్ష్మణ చాందా మండల కేంద్రంలో సీసీ రోడ్డు, ఎస్సీ సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసారు. లక్ష్మణ చాందా మండల కేంద్రంలో ప్రస్తుతం రూ.1.78 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాచాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు ముదిరాజ్ సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనకాపూర్ లో కేంద్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. వడ్యాల్ గ్రామంలో సెకండరీ పాఠశాల ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి భూమి పూజ చేశారు. అనంతరం పాఠశాల లో ఉన్న సమస్యలు తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, ఎంపీపీ అడ్వాల రమేష్, భూపాల్ రెడ్డి, చిన్నయ్య, మాజీ ఎంపీటీసీలు రాజు, సురేష్, గోవర్ధన్, లింగాగౌడ్, లక్ష్మణ్, జీవన్ రెడ్డి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



- అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్ అభివృద్ధి
- పర్యావరణహితంగా తీర్చిదిద్దుతాం
- ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు ఉండేలా చర్యలు
- వేర్ హౌస్ హబ్ గా డ్రైపోర్టు నిర్మాణం
- మచిలీపట్నం పోర్టుకు రోడ్డు,రైల్వే మార్గాలతో అనుసంధానం
- 100 కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్ల నిర్మాణం
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి

## అభివృద్ధిలో భాగంగా

# ఫ్యూచర్ సిటీ

## సీఎం రేవంత్ రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరాన్ని అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తెలంగాణ ప్రభుత్వ సంకల్పానికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ ను ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం వరల్డ్ ఎకనమిక్ ఫోరం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ, హీరో మోటార్ కార్ప్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. తక్కువ ఖర్చుతో ప్రజలు వేగంగా ప్రయాణించాలన్నది తమ ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చుతామని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామనీ పర్యావరణహితంగా హైదరాబాద్ ను నెట్ జీరో సిటీగా తీర్చిదిద్దాలనేది తమ అభిమతమన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ అవకాశాలు హైదరాబాద్ లో

మిగతా 3లో

# బీఆర్ఎస్ జోలికి వస్తే ఊరుకోం

## ఎమ్మెల్సీ కవిత

2 లో

- దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్ కు లేదు
- మూసీని ఏటీఎంగా మార్చారు
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు





# పట్టపగలే హత్య

- నడిరోడ్డుపై కత్తితో పొడిచి ఆటో డ్రైవర్ హత్య..
- హన్మకొండలో దారుణం!


3లో

# ముక్కలుగా నరికి.. కుక్కర్‌లో ఉడికించి..

## ఆపై చెరువులో పడేసి..

- భార్యను దారుణంగా హత్య చేసిన భర్త

**కలంజ్యోతి, రంగారెడ్డి :**



అతికిరాతకం.. దారుణమైన ఘటన రంగారెడ్డి జిల్లా మీర్‌పేటలో చోటు చేసుకుంది. భార్యను చంపి మృత దేహాన్ని ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించిన భర్త ఉదంతం కలకలం రేపుతున్నది. జనవరి

మిగతా 2లో

# ముక్కలుగా నరికి.. కుక్కర్‌లో ఉడికించి..

▸▸ మొదటిపేజీ తరువాయి



18న తన భార్య వెంకట మాధవి కనిపించడం లేదంటూ, ఆమె తల్లిదండ్రులతో కలిసి భర్త గురుమూర్తి మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని మీర్ పేట్ పోలీసులు దర్యాప్తులో తెలుసుకున్నారు. వెంటనే గురుమూర్తిని అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. దాంతో అసలు జరిగిన విషయం బయటకు వచ్చింది. తానే భార్య వెంకట మాధవిని హత్య చేసినట్లు అంగీకరించాడు. తరువాత మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడికించినట్లు చెప్పాడు. అనంతరం వాటిని ఓ సంచిలో మూట కట్టి జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు తెలిపాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై ఆధారాలు సేకరించే పనిలో ప్రస్తుతం పోలీసులు నిమగ్నమయ్యారు. మృతదేహం ఆనవాళ్ల కోసం జిల్లెలగూడ చెరువులో గాలింపు చేపట్టారు.

### ఆర్మీలో రిటైర్డ్ అయ్యి..



గురుమూర్తి గతంలో ఇండియన్ ఆర్మీలో పనిచేసి రిటైరయ్యారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం చేస్తున్నాడు. 13 ఏళ్ల క్రితం వెంకటమాధవితో గురుమూర్తికి వివాహం అయ్యింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తూప్రాన్‌పేట్‌లోని దండుపల్లి పరిధిలో నివాసముంటున్నారు. వెంకటమాధవిపై మిస్సింగ్ కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మీర్‌పేట సీఐ నాగరాజు తెలిపారు.

# బీఆర్ఎస్ జోలికి వస్తే ఊరుకోం

## ఎమ్మెల్సీ కవిత



**కలంజ్యోతి, యాదాద్రి:** ప్రభుత్వం గూండాగిరి చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం చూస్తే ఊరుకోదని ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని కవిత అన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజల కొంగుబంగారంగా యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ మహా అద్భుతంగా నిర్మించారని గుర్తు చేశారు. యాదాద్రిని టెంపుల్ సిటీ ఆఫ్ వరల్డ్‌గా నిలబెట్టుకున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. మూసీని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. "కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మా జోలికి వస్తే ఖబడ్దార్" అంటూ హెచ్చరించారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేధావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని.. ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు.

# యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్





**కలంజ్యోతి, జగిత్యాల :** స్వామీ వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమని స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆవిష్కరించి, స్వామీ వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత వివేకానందుడి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం మున్సిపల్ జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. వివేకానందుడి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. స్వామి వివేకానంద సమాజానికి చూపిన మార్గం ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, డివైఎస్వో రవిబాబు, డిఈ నాగేశ్వర్, కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్, గుర్రం రాము, దాసరి లావణ్య, పద్మావతి పవన్, బొడ్ల జగదీష్, నాయకులు చెట్పల్లి సుధాకర్, కొమురవెల్లి లక్ష్మి నారాయణ, స్వామి వివేకానంద సమితి సెక్రటరీ మ్యన మహేష్, టివి సూర్యం, నరేందర్ రావు, రామకృష్ణ, ఎసిఎస్ రాజు, సుధాకర్ రావు, గంగారాం, కత్రోజ్ గిరి, శరత్ రావు, రంగు మహేష్, రామకృష్ణ రెడ్డి, పోతునుక మహేష్, ఏనుగంటి రవి, క్రాంతి, చిట్ల మనోహర్, జంగిలీ శశి, సంకే మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్

**కలంజ్యోతి, జగిత్యాల :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. జనవరి 26 తారీకు నుండి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధిలో భాగంగా ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

ఉండాలని కోరుకుంటున్నామన్న రేవంత్ రెడ్డి అందుకు ఎలక్టిక్ వెహికిల్స్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఈ మేరకు ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దు చేశామన్నారు. తెలంగాణలో దేశంలోనే ఎక్కువ ఈవీ వాహనాలు అమ్ముడుపోతున్నాయని చెప్పారు. మొబిలిటీ ఒక్కటే అన్నింటికీ పరిష్కారం కాదనీ ఇప్పుడున్న పరిస్థితులను పర్యావరణ అనుకూలంగా మార్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అందుకే గ్రేటర్ హైదరాబాద్ సిటీలో ప్రజా రవాణా వ్యవస్థలో మూడు వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు సీఎం వెల్లడించారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేని లోటును పూడ్చడానికి ఈ డ్రై పోర్టును మచిలీపట్నం పోర్టుకు రోడ్డు, రైల్వే మార్గాలతో అనుసంధానం చేస్తామని వివరించారు. నగరాల అభివృద్ధికి,వాటి భవిష్యత్తుకు అర్బన్ మొబిలిటీ భవిష్యత్తుకు పునాది అన్నారు. తక్కువ ఖర్చు,తక్కువ సమయంలో చేరుకునే రవాణా సదుపాయాలున్న నగరాలే ఎక్కువ కాలం మనగలుగుతాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరంలో 1.2 కోట్లకు పైగా జనాభా ఉందన్న సీఎం దాదాపు వంద కిలోమీటర్లకు పైగా కొత్తగా మెట్రో లైన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పుడున్న దానికంటే ఇది రెండింతలు ఎక్కువ అన్నారు. తాను తన బృందంతో కలిసి జ్యూరిచ్ నుంచి దావోస్ కు రైలులో ప్రయాణించానన్న రేవంత్ రెడ్డి అదొక అందమైన అనుభూతిని కలిగించే ప్రయాణమని చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ 160 కి.మీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు ఉందనీ ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. ఆ రెండు రింగ్ రోడ్లను కలుపుతూ రేడియల్ రోడ్లు కూడా నిర్మిస్తామని చెప్పారు. రింగ్ రోడ్లకు అనుబంధంగా రింగ్ రైల్వే లైను నిర్మించాలనే ఆలోచనలున్నాయని సీఎం వెల్లడించారు.

# పట్టపగలే హత్య



**కలంజ్యోతి, వరంగల్ :** వరంగల్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. హన్మకొండలో నడిరోడ్డుపై పట్టపగలే ఒక వ్యక్తిని కత్తితో పొడిచి హతమార్చిన ఘటన స్థానికంగా ఉన్న వారిని షాక్ కు గురిచేసింది. అందరూ చూస్తుండగానే ఒక ఆటో డ్రైవర్ ను మరొక ఆటో డ్రైవర్ నడిరోడ్డుపై కత్తితో పొడిచి హతమార్చాడు. ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఇక ఈ ఘటన వివరాలలోకి వెళితే..

### ఆటో డ్రైవర్ దారుణ హత్య

హనుమకొండలోని అదాలత్ జంక్షన్ సమీపంలో ఇద్దరు ఆటో డ్రైవర్ల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ సమయంలో ఒక ఆటో డ్రైవర్ మరొక ఆటో డ్రైవర్ పైన కత్తితో దాడికి దిగాడు. వరుసగా ఆగకుండా ఆటో డ్రైవర్ ను కత్తితో పొడిచేసాడు. వరుస కత్తిపోట్లతో గాయపడిన ఆటో డ్రైవర్ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. ఘర్షణకు పాల్పడ్డవారు ఇద్దరు ఆటో డ్రైవర్లు కావడం గమనార్హం.

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఒక ఆటో డ్రైవర్ ఏనుగు వెంకటేశ్వర్లు చేతిలో మడికొండకు చెందిన మాచర్ల రాజకుమార్ దారుణ హత్యకు గురయ్యాడు. ఇక ఏనుగు వెంకటేశ్వర్లుకు, మాచర్ల రాజకుమార్ కు మధ్య గొడవకు అసలు కారణాలపైన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే వివాహేతర సంబంధమే దీనికి కారణం అని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

### అందరూ చూస్తుండగానే..

ఈ ఘటన పైన సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే ఈ కేసులో అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏది ఏమైనా పట్టపగలు నడిరోడ్డు మీద జరిగిన ఈ దారుణ ఘటన ప్రతి ఒక్కరిని భయాందోళనకు గురిచేస్తుంది.

### సినిమా చూసినట్టు చూసిన జనం

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఎంత కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నా, ఇలాంటి ఘటనలు జరగటం ఆందోళన కలిగిస్తుంది. అయితే పట్టపగలు నడి రోడ్డు మీద ఇంత దారుణం జరుగుతున్నా జనం మాత్రం సినిమా చూసినట్టు చూస్తూ ఉండిపోయారే కానీ కనీసం వారి గొడవ ఆపే ప్రయత్నం కానీ, కత్తితో దాడికి వస్తున్న సమయంలో అడ్డుకునే సాహసం కానీ ఎవరూ చేయలేకపోయారు.



## ఐదు గ్రామాల్లో గ్రామ సభలు

- 796 దరఖాస్తులు...
- సాగుకు అనువుగా లేని 150 ఎకరాలు గుర్తించిన అధికారులు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలోని సర్వాపూర్, బల్వంతాపూర్, నూకపల్లి, మద్దుట్ల, రామన్నపేట గ్రామాల్లో బుధవారం అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలు కలిపి ప్రజల నుంచి వివిధ పథకాలకు 796 దరఖాస్తులు స్వీకరించారు. సర్వాపూర్ లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించిన అధికారులు వాటిని గ్రామ సభలో చదివి వినిపించారు. అందులో క్వారీ, క్రషర్, గోదాం, లే అవుట్స్, పెట్రోల్ బంకులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 8 గ్రామాలలో దాదాపు 150 ఎకరాలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, ఆర్ఐలు రాణి, తిరుపతి, ఆయా పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.2.5 లక్షల ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

**కలంజ్యోతి, జగిత్యాల :** రూరల్ మండలం సంఘంపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజ్ కుమార్ కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్థితి లేక ఇబ్బంది పడుతున్నారు. స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి సీఎం సహాయనిది ద్వారా రూ.2.5 లక్షల విలువగల ఎల్ఓసి నీ రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాల ముకుందం, మాజీసర్పంచులు మల్లయ్యా, అంజన్న, గొడిసెల గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.





## ఆచార్య గంగాధర్ ను కలిసిన టంగుటూరి రాజేష్ ఖన్నా

**కలంజ్యోతి, హైదరాబాద్ :** హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ లో గల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్, తెలంగాణ తల్లి రూపశిల్పి ఆచార్య తోపారం గంగాధర్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ అందచేశారు. అనంతరము రాజేష్ ఖన్నా మాట్లాడుచూ నిరుపేద గంగపుత్ర కులములో జన్మించిన ఆచార్య గంగాధర్ ను వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘము తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో గంగాధర్ నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యా వికాసానికి కృషి చేస్తూ మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే
# పేదల అభివృద్ధి
### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి


**కలంజ్యోతి, నర్సంపేట** : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో 6 లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు. ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజాపాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి మంజూరి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల** : పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలో పలు 10, 25, 26, 27, 39 వార్డులలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.80 లక్షలతో అభివృద్ధి పనులకు పట్టణంలోని బీట్ బజార్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్లో రూ.35 లక్షలతో మరుగుదొడ్లు, మిగులు పనులు పూర్తికి జగిత్యాల ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్ పర్సన్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. జగిత్యాల పట్టణాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నూక పల్లి డబుల్



బెడ్రూం ఇండ్లను జగిత్యాల మున్సిపాలిటీ లో విలీనం చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటన పూర్తి కాగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ వస్తుందని తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులతో పట్టణం ఆదర్శంగా మారుతుందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు భారతి రాజయ్య, ఆరుముళ్ళ నరసమ్మ, రజీయుద్దిన్, అస్మా అంజుమ్ షకీల్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, తాజుద్దీన్, ఏఈ శరన్, కౌన్సిలర్ లు, నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



| | | | | |
|---|---|---|---|---|
| 2 | Vemulawada | Bheemaram | 8 | 45 |
| 3 | Vemulawada | Kathlapur | 19 | 100 |
| | | Total | 36 | 195 |
| | Choppadandi | Kodimial | 26 | |
| 2 | Choppadandi | Mallial | 31 | 102 |
| | | Total | 57 | 296 |
| | | | | 491 |

Therefore, the Administrative sanction is hereby accorded for the above CC Road and Drain works (93) for an amount of Rs.491.00 lakhs under MGNREGS 2024-25 Grant.

## మండలానికి రూ.కోటి 2లక్షల
# ఈజీఎస్ నిధులు

**కలంజ్యోతి, మల్యాల** : మల్యాల మండలానికి ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ. కోటి 2లక్షల నిధులు మంజూరైనట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు. బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిసిన సందర్భంగా ప్రోస్టింగ్స్ అందజేసినట్లు తెలిపారు. అలాగే తొందరగా పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించినట్లు మల్లేశం పేర్కొన్నారు.



## రాజయ్య కుటుంబానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : వరంగల్ జిల్లా అక్కల్ చెడ గ్రామానికి చెందిన ముత్యం రాజయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం నాయకులు పరామర్శించారు. ఆయన కుటుంబానికి రూ.6 వేలు అందజేశారు. కార్యక్రమంలో కుల పెద్దమనుషులు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, మత్స్య శాఖ అధ్యక్షుడు బోనగిరి స్వామి, బోనగిరి సారయ్య, తూట రమేష్, ఈర్ల శ్రీను, తూటి చిన్నశ్రీను, ఈర్ల వీరన్న, పెద్దమ్మల సతీష్, పెద్దమ్మల వీరన్న, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో ఆందోళన

**కలంజ్యోతి, జగిత్యాల** :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్విహిస్తున్న గ్రామ సభలు , వార్డు సభలు గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నాయి. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా గ్రామసభల్లో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కొడిమ్యాల మండల కేంద్రంలో అధికారులను ప్రశ్నించిన స్థానికులు జగిత్యాల జిల్లా కోడిమెల మండల కేంద్రంలో గ్రామసభ రసాభాసగా మారింది. లబ్ధిదారుల ఎంపికలో అవకతకలకు అధికారులు పాల్పడ్డారని అర్హులైన వారికి కాకుండా అనర్హులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రశ్నంచారు. ప్రజాపాలన దరఖాస్తులకు విలువ ఇవ్వకపోవడంతో ప్రజలు ఆందోళన చేపట్టారు. లబ్ధిదారుల ఎంపికలు అక్రమాలు జరిగాయని పలువురు ఆరోపణ చేశారు. ప్రజాపాలన దరఖాస్తులు ఎన్నిసార్లు చేసుకున్న ఆన్లైన్ చేయకపోవడంతో కింద పడుకొని గ్రామస్థుడునిరసన తెలిపారు.. గ్రామసభకు హాజరైన తహసిల్దార్ పోలీసుల పర్యవేక్షణలో గ్రామసభ నిర్వహించారు. పూర్తి సర్వే అనంతరమే లబ్ధిదారుల వివరాలు వెల్లడించాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల మండలం ధరూర్ గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరం వ్యక్తం చేసి ఆందోళన చేసిన గ్రామస్థులు, అనర్హులకు లిస్ట్ లో ఎంపికచేశారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితా లిస్ట్ ను తిరస్కరించి నిరసన జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ ప్రజాపాలన గ్రామసభలో అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు లబ్దిదారుల ఎంపికలో అవకతకలు జరిగాయని ఆరోపిస్తున్నారు. మొరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట 500 మందికి పైగా గ్రామస్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని మొరపల్లి గ్రామంలో రహదారిపై బైఠాయించి గ్రామస్థుల ఆందోళన వ్యక్తం చేశారు.






## బాధిత కుటుంబానికి
### 50 కేజీల బియ్యం అందజేత

**కలంజ్యోతి, చెన్నారావుపేట** : వరంగల్ జిల్లా పాపయ్యపేట గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో కోడూరు బుచ్చమ్మ మృతిచెందింది. కాగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి పార్టీ నాయకులు 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్, మాజీ వార్డ్ మెంబర్ మేడి సంతోష్, డాక్టర్ కత్తి స్వామి, కొండే భద్రయ్య, సుధాకర్, బుడిజ వెంకన్న, చెన్నూరు స్వామి, కమలయ్య పాల్గొన్నారు.

## హత్నూర మండలంలో ప్రజాపాలన సమావేశాలు

**కలంజ్యోతి, నర్సాపూర్** : నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలం లోని పలు గ్రామాలలో బుధవారం గ్రామ సభ సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారులు హేమ లత మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామ న్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నవనీత, సాదుల నగర్ మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ, వనరి గారి వీరేశం, గడ్డం రామరాజు, తలారి భాస్కర్, నాయకులు వనరి గారి ప్రభు, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

